


**అధ్యక్షులు**
**డీటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారులు

# దేవుని యొక్క కోత సమయము

క్రిస్టా అను పేరుగల స్త్రీ ఒకసారి చిన్న విత్తనాల కంపెనీ కోసం పనిచేసింది. ఆమె తన ఉద్యోగాన్ని ప్రేమించింది. ఆమె అమ్మిన ప్రతీ చిన్న విత్తనము చాలా అద్భుతమైన—ఒక కారట్, క్యాబేజి, లేక ఒక బలమైన ఓక్ వృక్షముగా దానికదే మారు సామర్ధ్యమును కలిగియుండుట
అపరిమితమైన అద్భుతమునకు అది ఆధారము.

క్రిస్టా తన కంప్యూటరు ముందు కూర్చోని ఆర్డర్లు తీసుకొని ప్రశ్నలకు జవాబిచ్చుటను ఇష్టపడేది. కాని ఒకరోజు ఆమెకు వచ్చిన ఒక ఫిర్యాదు ఆమెను ఆశ్చర్యపరచింది.

"విత్తనాలు పని చేయలేదు," వినియోగదారుడు అన్నాడు. "నేను వాటిని రెండు నెలల క్రితం, కొన్నాను మరియు ఇంకా ఏమీ జరగలేదు."

"మీరు వాటిని మంచి నేలలో పాతి పెట్టారా మరియు వాటికి తగినన్ని నీళ్ళు మరియు సూర్యకాంతిని ఇచ్చారా?" క్రిస్టా అడిగింది.

"లేదు, కాని నేను నా వంతు చేసాను," వినియోగదారుడు జవాబిచ్చాడు. "నేను విత్తనాలు కొన్నాను. తర్వాత, అవి మొలకెత్తుతాయని గ్యారంటీ ఇవ్వబడింది."

"అయితే మీరు వాటిని నాటలేదా?"

"లేదు. దాని అర్ధము నా చేతులకు మురికి అవటం."

క్రిస్టా దీని గురించి ఆలోచించింది మరియు నాటటానికి సూచనలు వ్రాయబడాలని నిర్ణయించింది. మొదటి సూచనగా ఏది ఉండాలి ఆమె పరిష్కరించింది: "విత్తనాలు మొలకెత్తటానికి నాటే సూచనలను మీరు అనుసరించాలి. మీరు వాటిని షెల్ఫుపై ఉంచి అవి ఎదగాలని ఆశించవద్దు."

కొంతకాలానికే మరొక ఫిర్యాదు ఆమెను కలవరపరిచింది.

"విత్తనాలు ఫలించుట లేదు," ఒక వినియోగదారుడు ప్రకటించాడు.

"మీరు వాటిని మంచి నేలలో నాటారా?" క్రిస్టా అడిగింది. "మీరు వాటికి తగినంత నీటిని మరియు సూర్యకాంతిని ఇచ్చారా?"

"ఓహ్, అవును," వినియోగదారుడు పట్టుబడ్డాడు. "కవరు మీద చెప్పినట్లుగా ఖచ్చితంగా—నేను అదంతా చేసాను. కాని అవి పనిచేయలేదు."

"అసలేమైనా జరిగిందా? అవి మొలకెత్తాయా?"

"ఏమీ జరగలేదు," వినియోగదారుడు అన్నాడు. "సూచించినట్లుగా నేను వాటిని నాటాను. నేను రాత్రి భోజనం కోసం టమాటాలు వస్తాయని ఆశించాను. నేనిప్పుడు చాలా నిరాశ చెందాను."

"ఆగండి," క్రిస్టా జవాబిచ్చింది. "విత్తనాలు మీరు ఈరోజు నాటారని చెప్పుచున్నారా?"

"ఎగతాళి చేయకండి," వినియోగదారుడు జవాబిచ్చాడు. "నేను వాటిని వారం క్రితం నాటాను. మొదటి రోజే టమాటాలను చూడాలని నేనాశించలేదు; నేను ఓపికగా ఉన్నాను. నన్ను మీతో చెప్పనియ్యుండి, చాలా నీళ్ళు వేసాను మరియు అప్పుడు, ఇప్పుడు మధ్య ఎదురుచూచుట ఉన్నది.

మరొక సూచన చేర్చాలని క్రిస్టా ఎరుగును. "ఈ విత్తనాలు జీవశాస్త్ర చట్టమునకు అనుగుణంగా ఉంటాయి. మీరు విత్తనాలను ఉదయకాలం నాటి, ఆ తరువాత వారము టమాటాలను తినాలని ఆశిస్తే, మీరు నిరాశ చెందుతారు. మీరు ఓపికగా ఉండాలి మరియు మీ యెదుట వికసింపచేయుటకు ప్రకృతి యొక్క కార్యము కొరకు వేచియుండాలి."

క్రిస్టా మరొక ఫిర్యాదు పొందే వరకు అంత్యా సవ్యంగా జరిగింది.

“మీ విత్తనాలందు నేను చాలా నిరాశ చెందాను,” వినియోగదారుడు ఆరంభించాడు. “కవరు సిఫారసు చేసినట్లుగా నేను వాటిని నాటాను. నేను వాటికి నీటిని ఇచ్చాను, వాటికి సూర్యకాంతి దొరకునట్లు చేసాను, మరియు వాటి కోత సమయము వచ్చేవరకు ఎదురుచూసాను.”

“మీరు అంతా సరిగా చేసినట్లు అనిపిస్తుంది,” క్రిస్టా అన్నది.

“అది అంతా బాగున్నది,” వినియోగదారుడు జవాబిచ్చాడు. “కాని నాకు వచ్చినవి జుకినీలు!”

“మీరు ఆర్డరు చేసినవి ఆ విత్తనాలని నా నివేదికలు చూపుచున్నవి,” క్రిస్టా అన్నది.

“కాని నాకు జుకినీలు వద్దు: నాకు గుమ్మడికాయలు కావాలి!”

“నాకు అర్ధం కాలేదు.”

“నేను ఆ విత్తనాలను నా గుమ్మడికాయల స్థలములో నాటాను — గత సంవత్సరం అదే నేల గుమ్మడికాయలను ఇచ్చింది. అవి ఎంత అందమైన గుమ్మడికాయల కాగలవో చెప్పచు, నేను మొక్కల్ని ప్రతీరోజు పొగిడాను. అయితే, పెద్ద గుండ్రని, నారింజ రంగు గుమ్మడికాయలకు బదులుగా, నాకు పొడుగైన పచ్చని జుకీనీలు వచ్చాయి. అవి చాలా ఉన్నాయి.!”

సూచనలు సరిపోవని మరియు ఒక సూత్రమును వివరించుట అవసరమని క్రిస్టా ఎరుగును: “మీరు నాటే విత్తనము మరియు నాటే సమయము కోత సమయమును నిర్ణయించును.”

**కోత సమయము యొక్క చట్టము**

దేవుని యొక్క కోత కాలము గురించి అపొస్తలుడైన పౌలు బోధించారు:

“మోసపోకుడి; దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును.

“ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమును పంటను కోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంటను కోయును.

“మనము మేలు చేయుటయందు విసుకక యుందము. మనము ఆలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము.” (గలతీయులకు 6:7–9).

ఇటీవల కాలములందు, ప్రభువు ఈ మార్పు చెందని చట్టమునకు అదనపు జ్ఞానమును మరియు అవగాహనను మనకిచ్చారు:

“ఈ లోక పునాదులకు ముందుగా పరలోకములో ఖండితముగా ప్రకటించబడిన, ఒక శాసనమున్నది, దానిపై దీవెనలన్నీ అంచనా వేయబడినవి—

“మనము దేవుని నుండి ఏ దీవెన అయినా పొందినప్పుడు, అది అంచనా వేయబడిన శాసనమునకు విధేయత ద్వారా కలుగును” (సి మరియు ని 130:20–21).

మనము విత్తు దానిని, మనము కోస్తాము.

దేవుని యొక్క కోత సమయము అతిశయముగా మహిమకరమైనది. ఆయనను గౌరవించు వారికి, ఆయన సమృద్ధియైన దీవెనలు “అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలత . . . వచ్చును . . . . మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడును” (లూకా 6:38).

భూలోక విత్తనాలకు ప్రయత్నము మరియు సహనము అవసరమైనట్లుగా, పరలోకములో అనేక దీవెనలకు అది అవసరము. మన మతమును షెల్పుపై ఉంచి ఆత్మీయ దీవెనలు కోయుటకు ఆశించరాదు. అయితే మన కుటుంబము యొక్క అనుదిన జీవితంలో సువార్త ప్రమాణాలను మనము నాటి మరియు పోషించిన యెడల, మన పిల్లలు వారికి మరియు భవిష్యత్తు తరములకు గొప్ప విలువ గల ఆత్మీయ ఫలమును ఫలించుటకు ఎదుగు గొప్ప సాధ్యత ఉన్నది.

మన ప్రార్ధనలకు దేవుని యొక్క జవాబులు ఎల్లప్పుడు వెంటనే రావు—కొన్నిసార్లు అవి అసలు వస్తున్నట్లుగానే కనబడవు—కాని ఆయన పిల్లలకు ఏది అవసరమో దేవునికి తెలుసు. నిశ్చయంగా, ఒకరోజు మనము చాలా స్పష్టంగా చూస్తాము, మరియు ఆరోజు మనము పరలోకము యొక్క మంచితనమును మరియు ఉదారత్వమును గుర్తిస్తాము.

అదే సమయంలో, మన బోధకుడు మరియు రక్షకుని యొక్క అడుగుజాడలలో నడుచుట, మేలైన మరియు శుద్ధి చేయబడిన జీవితాలను జీవించుట మన లక్ష్యము మరియు గొప్ప ఆనందము, ఆవిధంగా దేవుని యొక్క అమూల్యమైన దీవెనల వాగ్దానము మరియు ప్రశస్తమైన కోత మనదగును.

మనము విత్తు దానిని, మనము కోస్తాము.<br>
అది పరలోకము యొక్క చట్టము<br>
అది దేవుని కోత సమయము యొక్క చట్టము.

---

**ఈ సందేశము నుండి బోధించుట**

అనుబంధాలు, పరివర్తన మరియు సాక్ష్యము, లేక వృత్తి మరియు విద్యా సంబంధిత లక్ష్యములకు దేవుని యొక్క కోత సమయపు చట్టము ఎలా అన్వయిస్తుందో మీరు దర్శించువారితో చర్చించుము. ఈ చట్టమునకు సంబంధించిన లేఖనాలను చదువుము మరియు ఆలోచించుము, సామెతలు 11:18; 2 కొరింథీయులకు 9:6; మరియు ఆల్మా 32 వంటివి. నీతిగల ఫలితాలను సాధించుటకు ముందు లక్ష్యాలను సమీక్షించుటకు మరియు క్రొత్త లక్ష్యములను ఏర్పరచుటకు వారిని ప్రోత్సహించుము.

## పిల్లలు

# మీ కోత సమయమును యోచించుము

కోత సమయము గురించి దేవుని శాసనము ఏమనగా, మనము తర్వాత ఏదైనా కావాలనుకుంటే, ఇప్పుడు దాని కోసం మనము పనిచేయాలి. మనము ఒక తోటను పెంచాలనుకుంటే, మనం విత్తనాలను నాటాలి, వాటికి నీళ్ళు వేయాలి, మరియు కలుపు మొక్కలనుండి వాటిని కాపాడాలి. మనము దీనిని చేయకపోతే, తరువాత మనకే పంట కోత ఉండదు.

మీ జీవితంలో మీరు కోరుకొనదగిన కొంత మంచి "ఫలము" జాబితా క్రిందున్నది. ఈ దీవెనలను పొందుటకు మీకు సహాయపడుటకు ఈ నెలలో మీరు చేయగల కొన్ని విషయాలను వ్రాయుము.

- సంతోషకరమైన గృహము
- విద్య
- మంచి స్నేహితులు
- బాప్తీస్మము మరియు నిర్ధారణ
- యేసు క్రీస్తు యొక్క సాక్ష్యము

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, August 2014* యొక్క అనువాదము Telugu. 10868 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: మెస్సీయ

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకము. రక్షకుని యొక్క జీవితము మరియు మిషనును గ్రహించుట ఆయనయందు మీ విశ్వాసము ఏవిధంగా హెచ్చించును మరియు దర్శించు బోధన ద్వారా మీకు కావలికాయు వారిని దీవించును? అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళుము.*

రక్షకుని కార్యము యొక్క దశలను తెలిపే దర్శించి బోధించు సందేశముల యొక్క క్రమములో ఇది భాగము.

"పరిశుద్ధ మెస్సీయ యొక్క మంచితనము మరియు కనికరము మరియు కృప ద్వారా" (2 నీఫై 2:8) దేవుని యొక్క సన్నిధిలో మనము నివసించగలమని లేఖనాలు బోధించును. మెస్సీయ అనుమాట "అరామిక్ మరియు హెబ్రియ మాటకు అర్ధము అభిషేకించబడినవాడు," . . . క్రొత్త నిబంధనలో యేసు క్రీస్తని పిలవబడ్డాడు, అది గ్రీకులో మెస్సీయకు సమానము. దాని అర్ధము ప్రవక్త, యాజకుడు, రాజు, మరియు విమోచకుడు."[1]

పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ జెఫ్రి ఆర్. హాలండ్ సాక్ష్యమిచ్చారు: "(యేసు క్రీస్తు) ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు, ప్రభువులకు ప్రభువు మరియు రాజులకు రాజుగా భూమిని పాలించుటకు ఒకరోజు అంతిమ మహిమతో తిరిగి వచ్చు మెస్సీయ. పురుషుడు (స్త్రీ) రక్షించబడుటకు పరలోకము క్రింద మరే ఇతర నామము ఇవ్వబడలేదని నేనెరుగుదును."[2]

"(యేసు క్రీస్తు) లోకము యొక్క రక్షకుడు మరియు విమోచకుడు," ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ అన్నారు. "ఆయన వాగ్దానము చేయబడిన మెస్సీయ. ఆయన పరిపూర్ణమైన జీవితమును జీవించారు మరియు మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చెందారు. ఆయన ఎల్లప్పుడు మన పక్షమున ఉంటారు. ఆయన మన యుద్ధములను పోరాడతారు. ఆయన మన నిరీక్షణ; ఆయన మన రక్షణ; ఆయనే మార్గము."[3]

### *అదనపు లేఖనములు*

యోహాను 1:38–41; 4:25–26, 40–42; 2 నీఫై 6:13; 25:16–17

### *లేఖనముల నుండి*

క్రీస్తు యొక్క స్త్రీ శిష్యులు మెస్సీయగా ఆయన పాత్రకు సాక్షులుగా ఉన్నారు. క్రీస్తు యొక్క పునరుత్థానము జరిగిన ఉదయమున "సమాధి మీద ఉండిన రాయి తీయబడియుండుట" చూచిన మొదటి వ్యక్తి మగ్దలేని మరియ. ఆయన శరీరము సమాధిలో లేదని కనుగొన్న తరువాత "సమాధి బయట నిలబడి యేడ్చుచుండెను."

ఆమె వెనుకతట్టు తిరిగి యేసు నిలిచియుండుట చూచెను గాని ఆయన యేసు అని గుర్తుపట్టలేదు.

"యేసు—అమ్మా యెందుకు ఏడ్చుచున్నావు, ఎవనిని వెదకుచున్నావు? అని ఆమెను అడుగగా ఆమె ఆయనను తోటమాలి అనుకొని–అయ్యా, నీవు ఆయనను మోసికొనిపోయిన యెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము. నేను ఆయనను ఎత్తికొనిపోదునని చెప్పెను.

"యేసు ఆమెను చూచి—మరియా అని పిలిచెను. ఆమె ఆయన వైపు తిరిగి ఆయనను హెబ్రీ భాషతో రబ్బూనీ అని పిలిచెను, ఆ మాటకు బోధకుడని అర్ధము." ఆయన తోటమాలి కాదు కాని యేసు క్రీస్తు, మెస్సీయ అని మరియ గుర్తించింది (యోహాను 20:1–17 చూడుము).

**వివరణలు**

1. Guide to the Scriptures, "Messiah"; scriptures.lds.org.
2. Jeffrey R. Holland, "The Only True God and Jesus Christ Whom He Hath Sent," *Liahona,* Nov. 2007, 42.
3. Dieter F. Uchtdorf, "The Way of the Disciple," *Liahona,* May 2009, 78.

## *దీనిని ఆలోచించుము*

మెస్సీయగా రక్షకుని పాత్రను గ్రహించుట ఎందుకు ముఖ్యమైనది?

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *Visiting Teaching Message, August 2014* యొక్క అనువాదము, Telugu. 10868 421.